## 12

# దేవుడు మరియు గుసగుసలాడుట (4:11, 12)

గత సంవత్సరములో మేము PTL క్లబ్ మరియు జిమ్ బేకర్ అనువారు పడిపోవుట మీడియా క్రానిక్ల్‌లో చూసాము. దానిని గూర్చిన వార్త ప్రతిచోటయున్నది: నెట్ వర్క్ వార్తకార్యక్రమాలలో మరియు వార్త పత్రికలలోను మరియు టీ కొట్లలలో దొరుకు కాలక్షేపపు వారపత్రికలలో అన్ని చోట్ల దీనిని గూర్చిన వార్త వ్యాపించింది. న్యాయవాదులు భంగకరమైన వాదనలను కూడ చేసారు, మరియు హాస్యనటుల హాస్యములను (నవ్వించేవిగా ఉన్నా లేకున్నా) విన్నాము.

అందరు మాట్లాడుకొనుచున్న, దేవునిని సేవిస్తున్న వారికి అభ్యంతరమైన లేదా ఇబ్బంది పెట్టు అసహ్యకరమైన స్థితికి కారణమేంటి? "దైవజనుడుగా" ఉండవలసిన మనిషి పడిపోయినప్పుడు అపవాది ఎంతో సంతోషించునని మనకు తెలుసు, మరియు ప్రపంచము కూడ అంతే. అందుకే Pat Robertson గారి జ్యేష్ఠకుమారుడు వివాహ సంబంధము వలననే జన్మించాడన్న వార్తను ప్రెస్‌వారు ప్రకటించారు. అందుకే దేవుడు తనను దత్తునిగా చేసుకొన్నాడని Pat Robertson గారు చెప్పాడన్న వార్తను వినుటకు లోకం సంతోషించింది. అందుకే జిమ్మి స్వాగర్స్ పారిపోయాడన్న వార్త మాస్ మీడియాలో ఎదురులేని కథగా సాగిపోయింది. ప్రపంచము ఈ కథను మాత్రమే కాదు; దానిలోని నీచమైన వివరాలు కూడ తెలుసుకోవాలని అనుకుంది.

కానీ ప్రపంచము మాత్రమే అటువంటి పరిస్థితుల గూర్చి మాట్లాడాలను కుంటుందా? మనందరము కూడ. సువార్తికులు కూడ చాలా చెడ్డవైన పనికిరాని కాలక్షేపపు మాటలు, గుసగుసలు చెప్పుకొందురని నేను విన్నాను. ముఖ్యముగా ఒకరిని గూర్చి ఒకరు చెప్పుకొనుట. నాకు బాధగా అనిపించినప్పటికిని, నేను యిది నిజమే అని నమ్ముచున్నాను. మనం సాధారణంగా ఎవరు తొలగించబడ్డారు? ఎందుకు వాళ్ళు నైతికం-గానూ వృత్తిపరంగానూ ఏం తప్పులు చేసారు. వాళ్ళకు ఎంత జీతము లభిస్తోంది, మొదలైన విషయాలను తెలుసుకుంటాము. అప్పుడప్పుడు క్రైస్తవులు యితర క్రైస్తవుల గురించి మాట్లాడుతుంటారు. మనలో ఒక సభ్యుడు ఏదైనా గుర్తించదగిన పాపము చేస్తే అది క్షణాలలో భయంకరమైన అగ్నిలా వ్యాపించును. యిలా ప్రచారం అవుతున్న కొన్ని కల్పిత కథలవల్ల కొందరు సంఘమునకు రావడం మానవేస్తున్నారని లేదా ఒక సంఘమునకు మరొక సంఘమునకు మారుతుంటారని మనకు తెలుసు. ఒకరిని గూర్చి ఒకరు చెడుగా తెలుసుకొనుచు దానిని గూర్చి చెప్పుకొనుటలో మనము ఎందుకు సంతోషిస్తాము?

యాకోబు, మనము నమ్మిన ప్రకారము జీవించుటకు నడిపించుటలో పని కలిగియుండి, మనము ఒకరి మీద ఒకరము విరోధముగా మాట్లాడక యుందుమనే కోరికను మన యెదుట ఉంచియున్నాడు. మరల, ఆయన ముఖ్యమైన అంశము పై దృష్టిసారించెను: క్రైస్తవుడు, వాడు నమ్మిన దానినిబట్టి, లోకానికి భిన్నముగా ఉండవలెను. యాకోబు కేవలం ఒకరిని గూర్చి ఒక పనికిరాని మాటలను గుసగుసలను మాట్లాడరాదని చెప్పుట మాత్రమే కాదు కాని, ఎందుకు

చెప్పకూడదో నాలుగు కారణాలు తెలిపెను.

## క్రమపరచుట (4:11)

యాకోబు సరళముగా, సూటిగా మొదలు పెడతూ, “సహోదరులారా, ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడి” (4:11ఎ). ఈ సాధరణమైన ఉపదేశములో ఒక క్రైస్తవుని గూర్చి యితర క్రైస్తవునితో చేయు సంభాషణ క్రమబద్దీకరించబడింది. మూలంలోగల భాషలో దూషణ అనేది చోటుచేసుకుంటుంది, కాబట్టి సహోదరులు ఇటువంటిదానిని ఆపవలెను అని అర్థమిచ్చుచున్నది. ఆ సర్వసాధారణమైన ఆజ్ఞకు వాస్తవానికి వివరణ అవసరమైయున్నది.

ఇతరులను గూర్చి మాట్లాడే వారిని గూర్చి దేవుడు ఎప్పుడు ఉన్నతమైన అభిప్రాయం కలిగియుండలేదు (సామెతలు 20:19; 26:20; రోమీయులకు 1:29, 30; 1 కొరింథీయులకు 6:10). అయితే ఎందుకు మనము దేవుని దృష్టిలో ఇష్టంలేని విధంగా మనం ఉండాలని ఎందుకు ఇష్టపడుచున్నాము? బహుశ విల్ రోజర్స్ అనువాడు పనికిరాని మాటలను గూర్చి చాలా చక్కగా లెక్కించి ఈ విధంగా చెప్పినట్లున్నాడు, “కేవలం ఒకే ఒక సమయంలో ప్రజలు పనికిరాని కాలక్షేపపు మాటలు చెప్పుటకు ఇష్టపడరు, అది ఎప్పుడంటే వారిని గూర్చి చెప్పుచున్నప్పుడు.” ఇది బహుశ యితరుల యొక్క చెడును గూర్చి తెలుసుకొన్నప్పుడు మనలను గూర్చి మనం చాలా గొప్పగా ఆలోచించుకుంటాము. గుసగుసలాడుటకు ఇది ఒక హేతుబద్ధమైన కారణంగా కనపడుచున్నది.

మనము ఒకరికి విరోధముగా ఒకరము ఎందుకు మాట్లాడుకూడదు అనే విషయాన్ని తెలుసుకొనుటకు ముందుగా ఇంకొక విషయాన్ని చూద్దాము. కొన్నిసార్లు మనము ఒక సహోదరునికి గూర్చి నిజము చెప్పినట్టయితే మనము దానిని సమర్థించవచ్చు *కానీ* యాకోబు చెప్పుచున్నది అది కాదు. అతడు తన ఆజ్ఞలో ఏ అర్హతలను అనుమతించుటలేదు. యాకోబు చాలా తేటగా పరిశుద్ధాత్మ ప్రేరణచే మనము ఒకరికి ఒకరము వ్యతిరేకముగా మాట్లాడకూడదని చెప్పుచున్నాడు.

## ఆజ్ఞకు గల కారణాలు (4:11, 12)

### వారిని గౌరవించుటకు

మనము ఒకరికి ఒకరము వ్యతిరేకముగా మాట్లాకుండ ఉండడానికి గల మొదటి కారణం మనము *ఒకరికొకరము కలిగియున్న గౌరవాన్ని బట్టి* వాక్యములో, “సహోదరత్వము” గూర్చి ఒత్తి చెప్పుట దీనికి ఒక సాక్ష్యమైయుంది. “*సహోదరులారా* ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడి; తన “సహోదరునికి” తీర్పు తీర్చువాడు ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా మాటలాడి ధర్మశాస్త్రమునకు తీర్పు తీర్చుచున్నాడు” అని 11 వచనం తెలుపుచుచున్నది. (నొక్కి చెప్పింది నాది.) కుటుంబ సభ్యులను పోలిన బంధముచే సహోదరులు ప్రేమచే బంధించబడవలసినవారైయున్నారు (రోమీయులకు 12:10; గలతీయులకు 6:10). వాక్యమేమి చెప్పుచున్నదనగా, మన సహోదరుని గూర్చి మనకు ఏమైనా తెలిస్తే, మనం దానిని ఎవరికి చెప్పక నేరుగా వెళ్ళి అతనితోనే మాట్లాడవలసిన వారమైయున్నాము. యిది చేయుటకు అనుకూలమైనది సులువైనది కాదు కానీ, మన సహోదరుని ఆత్మ గూర్చియైన ప్రేమ మరియు

చింతన మనలను అలాచేయుటకు బలవంతము చేయును. ఎవరెవరితోనో మాట్లాడుతూ నా సహోదరునియొద్దకు వెళ్ళకుండుట బైబిలుపరమైన గౌరవాన్ని చూపించకయుండటయగును.

**ధర్మశాస్త్రము పట్ల గౌరవము**

నా సహోదరుని యెడల నాకు కలిగిన గౌరవమును బట్టి మాత్రమే కాక *ధర్మశాస్త్రము యెడల ఉన్న గౌరవమును బట్టి కూడ* నా సహోదరునికి విరోధముగా మాట్లాడక యుందును. దీనిని వెంటనే మనం చదవగలము, "తన సహోదరునికి విరోధముగా మాట లాడి తన సహోదరునికి తీర్పు తీర్చువాడు, ధర్మశాస్త్రమునకు తీర్పుతీర్చుచున్నాడు. నీవు ధర్మశాస్త్రమునకు తీర్పు తీర్చినయెడల ధర్మశాస్త్రమును నెరవేర్చువాడవుకాక, న్యాయము విధించువాడవైతివి." "ధర్మశాస్త్రమంటే ఏమిటీ?" మనం తెలుసుకోవాలి. చాలా స్పష్టంగా, యాకోబు పాత ధర్మశాస్త్రాన్ని సూచించుటలేదు. వాక్యభాగము "రాజరిక ధర్మశాస్త్రము"ను సూచించినట్టుగా కనబడుచున్నది (2:8) మరియు "స్వాతంత్ర్యము ఇచ్చు నియమము" (2:12). ఆయన మనం చేస్తున్న దానియొక్క భావమేమిటో చూడాలని కోరుకుంటున్నాడు. మొదట, మనము లోబడవలసిన ధర్మశాస్త్రాన్ని మనము అతిక్రమించుచున్నాము. రెండవది, మనలను మనము ధర్మశాస్త్రమునకు పైగా ఉంచుకొనియున్నాము. ధర్మశాస్త్రము "ఒకరినొకరు ప్రేమించుడి" అని చెప్పుచున్నది. మన క్రియలలో అది తప్పు అని చెప్పుచున్నాము. అది "ఒకరినొకరు ఎగతాళిచేస్తూ దూషించుకొనుడి" అని చెప్పియుండాలి. దానికి ఫలితముగా, మానవాళికి దేవుడు నియమమును ఇచ్చినదానికంటె ఎక్కువగా మనము ఎరుగుదుము అని చెప్పుచున్నాము.

**దేవుని యెడల గౌరవము**

మూడవది, దేవుని యెడల మనకున్న గౌరవమునుబట్టి మనము ఒకరిని గూర్చి ఒకరము మాట్లాడకూడదు, "ఒక్కడే ధర్మశాస్త్రమును నియమించి న్యాయము విధించువాడు; ఆయనే రక్షించుటకును నశింపజేయుటకును శక్తిమంతుడైయున్నాడు; ..." (4:12) అని యాకోబు చెప్పుచున్నాడు. దేవుడు మాత్రమే ధర్మశాస్త్రమును ఇచ్చువాడు, మరియు ఆయన మాత్రమే తానిచ్చిన ధర్మశాస్త్రమును రద్దు చేయుటకును, లేదా మార్పుచేయుటకును అధికారము కలిగినవాడు. మన క్రియలు ధర్మశాస్త్రాన్ని మార్చలేవు, కాని దానిని అతిక్రమిస్తాం. మనకు మనమే దేవునికంటె ఎక్కువగా ఎరిగినవారము అని అనుకోవడము మన అహంకారమగును. దేవుడు ఒక్కడే న్యాయవాది. ఆయన మాత్రమే తీర్పు తీర్చుటకు అర్హుడైయున్నాడు. సమస్త సత్యము ఆయన ఎరుగును, ఆయన పాప మాలిన్యమును తెలిసినవాడు; ఆయన మనలను ఎరుగును, మనము చెప్పుచున్నదాని అర్థమేమనగా మన సహోదరునికి వ్యతిరేకముగా మాట్లాడుచున్నప్పుడు మనము తీర్పు తీర్చుచున్నాము. కానీ దేవుడు మాత్రమే అటువంటి తీర్పును తీర్చువాడై యున్నాడు.

**మనపట్ల మనకు గౌరవము**

నాలుగవది, మనము మన సహోదరునికి వ్యతిరేకముగా మాట్లాకూడదు ఎందుకంటే మనలను మనము ఎట్లు గౌరవించుకొనవలసినవారమైయున్నాము. NIV 11 వచనము కొంత

బలహీనమైనదిగా ఉంది కానీ అది పూర్తి శక్తితో యిక్కడ ఇట్లు చెప్పుచున్నది: "పరునికి తీర్పు తీర్చుటకు నీవెవడవు?" (4:12). వావ్! సరిగ్గా కళ్ళ మధ్యలో! నా బలహీనత అంతటితో, సంఘర్షణలతో, సమస్యలతో మరియు పాపములతో నా సహోదరుని గూర్చి మాట్లాడుటకు నేనెవరను? నా ప్రవర్తనను, యితరులను గూర్చి మాట్లాడు నా తీరును చూచి యేసు నావైపుకు క్రిందికి చూచి "వేషధారి" అని అంటాడేమోనని నాకు భయము కలుగుచున్నది!

**ముగింపు**

మనము దాదాపు "పనికిరాని కాలక్షేపపు మాటలు" చెప్పుటను చిన్న పాపముగా పరిగణిస్తాము. "ఇతరులతో పోల్చితే ఇది చాలా అల్పమైనదిగా" మనమనుకుంటాము. వాస్తవానికి ప్రపంచము దానిని ఒక గొప్ప కళగా భావించింది. గాసిప్ కాలమ్స్ మరియు TV షోలలో వస్తున్నాయి. కానీ దేవుడు దానిని చూసిన విధమదేనా? విశ్వాసుల కుటుంబ బాంధవ్యాలను భంగం చేసుకొనుట పాపము. మన రాజరిక చట్టాన్ని మనం అతిక్రమించాం. మనలను మనం దేవుని స్థానములో ఉంచుకొని మరియు మన స్వీయ పాపపు స్థితిని గ్రహించక ఉన్నాం. మనలో మనము "ఒకరి వ్యతిరేకముగా ఒకరు మాట్లాడుకుందునట్లు నిశ్చయించుకొందాము రండి."